

# సీతాచంద్రిక

అత్రివిల్లి బాలసుబ్రమణ్యం

ఐదేళ్ళ జర్వాత అదే చూడ్డం తమ్ముడ్ని. ఈ ఐదేళ్ళలో బాగా మారిపోయాడు వాడు. ఐదేళ్ళ క్రితం, స్కూల్ ఫైనల్ చదువుతూ కామోసు – సెలవుల్లో కాలం నెట్టడానికని తమ దగ్గరకి వచ్చాడు. అప్పుడు – పసితనం ఛాయలు పూర్తిగాపోయి, యువ్వనం ఛాయలు పూర్తిగా ఆవరించిన – మూర్తీభవించిన అమాయకత్వం వాడు.


ఇప్పుడు- తీర్చిదిద్దిన మీస కట్టుతో, ఉత్సాహం పొంగుతున్న కళ్లతో, ఎర్రని దృఢమైన ఆకృతిని దాల్చిన పెదాలతో, అందంగా ముఖంమీద పడే క్రాపుతో, గంభీరం, స్థిరత్వం, చిలిపితనం- ఉట్టిపడే ముఖంతో, బలంగా రూపుదిద్దుకున్న శరీరంతో- మూర్తీభవించిన నవయవ్వనంవాడు. యవ్వనం.మనుషుల నెంతలో మారుస్తుంది? గ్రాడ్యుయేటయి, అందంగా, యవ్వన ప్రకాశంతో వెలిగిపోతున్న- ఇరవై ఏళ్ళ ఆయువకుణ్ణి చూస్తుంటే- 'వీడు తన రక్తం పంచుకు పుట్టిన తమ్ముడ' నే భావం కలుగుతుంటే- విశ్వనాథం ఆపాదమస్తకమూ ఏదో తెలియని అలౌకికానందంతో చలిస్తూంది; ఏదో గర్వభావంతో మనసు ఉప్పొంగి పోతూంది.

"ఆదేవిటన్నయ్యా అలా చిత్తరువులా బిగిసిపోతున్నావ్? నేను, గోపాలాన్ని- నీతమ్ముణ్ణి! అప్పుడే మరిచిపోయావా?" గోపాలమే ముందుగా అతణ్ణి పలకరించాడు.

"లేదురా! మరచి పోవడానికి నువ్వు పైవాడివట్రా? నిన్ను చాలా రోజులకి చూసిన ఆనందంలో అలా అయిపోయానంతే, మరేం లేదు-" అంటూ, "ఇదిగోరా, మీవదిన! నువ్వొస్తున్నావని వకటే సంబరపడి పోయిందిందాకటిదాకా!" అంటూ, "సుమా! ఏవిటలా బిర్రబిగిసిపోయావు? నీముద్దుల మరిది నప్పుడే మరచిపోయావా? అప్పుడే ఎంతైనా అయిదేళ్ళయిందికదూ నువ్వూ, నేను. వాడ్ని చూసి-" అన్నాడు.

తనను తాను మరచిపోయి, తదేకంగా తనవేపు చూస్తున్న సుమతిని, "ఏం వదినా! బాగున్నావా? మరచిపోయినట్టున్నావ్- నన్ను, నీముద్దుల మరిదిని-" నవ్వుతూ పలకరించాడు గోపాలం.

సుమతి ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోలేక పోతుంది. ఐదేళ్ళ క్రితం అతనిక్కడికి వచ్చినప్పుడు- అతనిలో కేవలం ఒక అమాయక బాలుణ్ణే చూసిందామె- అందుకే, విస్సంకోచంగా, స్వయంగా, చనువుతో అతని అవసరాలన్నీ చూసేది. తలంటు పోయటం దగ్గర్నుంచి, అతను మితిమీరిన చనువు వలన అన్నం దగ్గర చంటి పిల్లాడిలా మారాం చేస్తే- బుజ్జగించి, స్వయంగా తినిపించటం వరకు- అతని పనులన్నీ స్వయంగా తానే చూసి పెట్టేది. అతనుకూడా, అంతకంటే అప్యాయంగా- 'వదినా, 'వదినా,' అంటూ, కన్నతల్లిని చంటి బిడ్డ వెంటనంటి వుండేట్టు- రోజంతా ఆమెతోనే కాలం గడిపేవాడు. అటువంటి చిలిపి, చిన్నారి, ముద్దుల మనిషి- ఈనాడు అందంగా, నిండుగా, మూర్తీభవించిన పురుషత్వంతో- తన ముందు ప్రత్యక్షమయేసరికి- ఏదో అనుకోని తడబాటు, ఆనందం, ఎందుకో లేశమాత్రం సిగ్గూ- ఆమెలో ఒక్కసారిగా అపాద మస్తకమూ వ్యాపించాయి.



తనలో కలుగుతున్న మార్పులను బలవంతంగా అణచివేస్తూ, "బావున్నావా, గోపీ!" అంటూ నవ్వుతూ పలకరించింది. అతను తనడిగిన కుశల ప్రశ్నల కది సరియైన జవాబు కాదనికూడా ఆమెకాసమయంలో తట్టలేదు.

వాళ్ళలో కలుగుతున్న మార్పులను ఒకకంట గమనిస్తూనే, ఏమీ ఎరగనట్టు. "ప్రయాణం సుఖంగా జరిగిందా, గోపీ! ఉత్తరమైనా రాశావుకావు ముందుగా. స్టేషను కొచ్చేవాళ్ళం కదా!" అన్నాడు విశ్వనాథం.

"రాశానన్నయ్యా! బహుశా. అందుండదేమో! రేపో, ఎల్లుండో నేనే స్వయంగా అందుకుంటాన్లే! అయినా, ఫర్వాలేదు. ప్రయాణం సుఖంగానే గడిచింది." బూట్లు విప్పుకుంటూ అన్నాడు గోపాలం.

"త్వరగా స్నానం చేసిరా, గోపీ! ఎప్పుడు తిన్నావో ఏమో!, అన్నం వడ్డిస్తాను." ఆప్యాయంగా అన్నది సుమతి. అతని వేపు నిర్నిమేషంగా చూస్తూ.

"నీ ముద్దుల మరిది వచ్చాడు. ఇక నా మాట నీకు పటా కేనా సైముండదేమో! ఇంక నా పని." చలోక్తిగా అన్నాడు విశ్వనాథం, భార్య ముఖంలోకి చూస్తూ.

"పోండి మీరూ! రావయ్యా". అంటూ సుమతి వంటింటికేసి దారి తీసింది.

విశ్వనాథం, గోపాలం- ఒకర్నొకరు చూసుకుని నవ్వుకున్నారు

* * *

ఆ మర్నాడు వేకువజామునే గోపాలానికి తెలివొచ్చింది. ఇంకా పడుకుందామనుకున్నా, నిద్ర 'మరి రాను పొమ్మ'ంది. మర్లాభం లేదనుకుని, పక్కమీంచి లేచి, బద్ధకంగా వళ్ళు విరుచుకున్నాడు.

బాత్‌రూమ్‌కేసి నడిచాడు ఏదో ఆలోచిస్తూ, పరధ్యానంగా. తలుపులు ఒక్కసారిగా నెట్టాడు అంతే! లోపలి దృశ్యాని కతని వళ్ళు ఒక్కసారిగా 'ఝల్లు'మంది; రోమాలు నిక్కబొడుచుకున్నాయి; శరీరంలోని రక్తమంతా కళ్ళలోకి ఒక్కసారిగా ప్రవహించినట్టుయి, కళ్ళు ఎర్రగా, భారంగా తయారయ్యాయి; ఏవో అదృశ్య హస్తాలు మూకుమ్మడిగా తన శరీరమంతా కితకితలు పెట్టేస్తున్నట్టు- వళ్ళు జలదరించింది; జ్వర తీవ్రతలో నాసికా రంధ్రాలు వేడి గాడ్పులతో కంపించినట్టు- అతని ముక్కురంధ్రాలు విపరీతంగా వేడెక్కి, చలించాయి; కాళ్ళ క్రింద భూమి కూరుకుపోతున్నట్టు, వున్నట్టుండి తన కాళ్ళలోని శక్తంతా క్షీణించిపోయి, నిలద్రొక్కుకోలేక- భూమ్మీద పడిపోతున్నట్టు ఫీలయ్యాడు.

అంతగా అతణ్ని కలవరపరచిన దృశ్యం- లోపల సుమతి అర్ధనగ్నంగా స్నానం చేస్తుండడం! బహుశా- ఇంత వేకువనే ఎవరూ లేవరనే ధైర్యంతో కామోసు, నిస్సంకోచంగా, తలుపులు గడియనన్నా వేయకుండా, కూనిరాగాలు తీస్తూ- 'షాంపు'తో తల రుద్దుకుంటూంది. ఒంటిమీద వున్న చాలీచాలని చీరె- ఆమె శరీరంలోని ముఖ్యావయవాలను దాచడానికి వృథా ప్రయాస పడుతూంది. నిండుగా వూదుతున్న బెలూను ఎప్పటికో ఒకప్పటికి 'ఠప్' మని పేలి తీరుతుంది- ఎంత జాగ్రత్త తీసుకున్నా! యవ్వనమూ అంతే! ఎన్ని అడ్డంకులున్నా. వాటిని తొలగించుకుని మరీ పైకి విజృంభించి తీరుతుంది. కడలి కెరటాల్లా- బుడగలు వస్తూన్న 'షాంపూ' నురుగు- ఆమె నిమ్నోన్నతాలతో పోటీ చెయ్యలేక, కృంగిపోతూంది అతుక్కుపోయినట్టున్న ఆ తడి చీరలో- ఆమె యవ్వనావయవాలు- కట్టలు త్రెంచుకుపోతున్న నదీ ప్రవాహంలా. సాగతీస్తున్న రబ్బరులా- విపరీతంగా విజృంభిస్తున్నాయ్.

ఎదుట అలికిడి విన్న సుమతి- ఒక్కసారిగా తలెత్తిచూసి, స్తంభించిపోయింది, ఒక్క క్షణం నోటమాట పలకలేదామెకు. తన కంగారునుండి తేరుకుని, తేరిపార చూసేసరికి- తప్పు చేసిన వాడిలా నడచిపోతున్న గోపాలం కన్పించాడు. లజ్జతో వళ్ళంతా కంపించినట్టయింది. ఊడిపోతున్న చీరెను బలంగా ఒళ్ళకు హత్తుకుంటూ తలుపులకు గడియ వేసింది.

అనుకోకుండా అదే సమయంలో నిద్రలేచి, అటొస్తున్న విశ్వనాథానికేమీ బోధపడలేదు. అతనుచూసింది

గోపాలం తల వంచుకుని, బాత్‌రూమ్ నుంచి వస్తుండటం, తన భార్య జారి పోతున్న చీరెను చుట్టబెట్టుకుంటూతలు ప్లలు వేస్తుండటం- ఇది! దీన్నెలా అన్వయించుకోవాలో తెలియలేదతనికి!

ఆరోజు జరిగిన సంఘటనను ఆట్టే పట్టించు కోకుండా. దాన్ని మరిచిపోయి నట్టు- గోపాలం, సుమతి యథాప్రకారంగా- మునుపటిలానే చనువుగా మెసులుతున్నారు. విశ్వనాథం మాత్రం ఎంత ప్రయత్నించినా ఆసంఘటనను మరచిపోలేక పోతున్నాడు. అతనిమనసు పరిపరివిధాలుగా ఆలోచిస్తూ, రోజురోజుకీ సంకుచితమై పోతూంది. అది అనుకోని సంఘటనని అతను తనను తను నమ్మించుకోలేక పోతున్నాడు. ఇదేం చేళ్ళ క్రితమైతే, ఇటువంటి సంఘటనలొక డజను చూసినా- అతనేమీ అనుమానించే వాడుకాదు, కానీ, ఇప్పుడుగోపాలం ఇరవై ఏళ్ళ నవయువకుడు. సుమతి అతనికన్నా ఓబదేళ్ళు పెద్దదైనా- ఆమెకూడా యవ్వనవతే! పెళ్ళయి ఐదేళ్ళయినా- తనజాగ్రత్త వల్లనె తేనేవి, ఇప్పటిదాకా పిల్లలుకలగక పోవటం చేతనైతేనేవి- ఆమెశరీరపటుత్వం, యవ్వనం. సౌందర్యం -లేశ మాత్రమైనా తగ్గలేదు సరికదా- రోజురోజుకీ కొత్త కొత్తరూపు రేఖల్నీ, మెరుగుల్నీ, అవయవపు పొంపుల్నీ తీర్చిదిద్దు కుంటుంది. అటువంటి పరిపూర్ణ యవ్వనవతి యైనతనభార్య అర్ధనగ్నంగా స్నానం చేస్తున్న గది లోంచి- తడబడే అడుగులతో వయసులోవున్న తమ్ముడు బయటికి రావటం, జారిపోతున్న చీరను బలంగా గుండెలకు హత్తుకుంటూ సుమతితలుపు వేసుకోటం- మరచి పోవాలన్నా మరువలేక పోతున్నాడు. ఏమీలేక పోతే, ఎప్పుడూ ఆలస్యంగా నిద్రలేచే గోపాలం ఆరోజంత పెందలకడనేఎందుకు లేసాడు? సుమతి స్నానం చేస్తున్నసమయములో. అక్కడెందు కుంటాడు? సందేహంలేదు! ఇద్దరుయవ్వన తమకంలో వున్నారు- అందులో గోపాలం మగాళ్ళలో 'స్టన్నింగ్ బ్యూటీ' అన్నొప్పొచ్చు - ఎంత మరదైనా, సుమతిమీద అతని కెలాంటి ఒప్పియనూ' లేదంటే నమ్మట మసాధ్యం! సుమతికూడా అతనిమీద మరులుగొనుండొచ్చు - పెళ్ళయినా, తనున్నా- 'పాతొకరోత - కొత్తొకవింత' కదా! అసలారోజు- గోపాలాన్ని చూస్తూనే వళ్లుమరిచి పోయినప్పుడే- తనకనుమానం వచ్చింది. ఎలాగో సరిపెట్టుకు

---

● టీచరు : గోపీ, రాజకీయ నాయకుడికి ఉపాధ్యాయుడికి భేదం ఏమిట్రా ?

గోపి అర్థం లేకుండా వాగేవాడు రాజకీయ నాయకుడుసార్, అర్థం కాకుండా వాగేవాడు ఉపాధ్యాయుడండి.

న్నాడు. కానీ, ఇప్పుడు .... అవుని
ప్పుడు....తను ఆఫీసులో వున్నాడు....
గోపాలం, సుమతితప్ప వేరెవ్వరూలే
రింట్లో .... అంటే .... గోపాలం, సు
మతీ .... ఒకరి ఒళ్లో, చేతుల్లో ....
వకరు.... అలౌకికానం దాన్ని....

• • •

గోపాలం- ఆసంఘటన జరిగిన తర్వాతనుండీ బయటికి మరచిపోయినట్టున్నా- లోపల్లోపల మధన పడిపోతున్నాడు, వదిన మాటెలావున్నా, అన్నయ్య ఆరోజు తనకేసి చూసిన చూపు జీవితాంతమూ మరిచి పోలేను. తప్పొప్పుల మాటెలావున్నా- అనవసరంగా వాళ్ల సంసారంలో కలతలు రేపడం తనకిష్టంలేదు. విశ్వనాధం చూపులబట్టి- ఆరోజు తమమీద అతనికిబాగానే అనుమాన మొచ్చిందని గ్రహించాడతను. అప్పటినుండి తనతో ముభావంగానే వుంటున్నాడు, విశ్వనాధం.

సుమతిమాత్రం అనుకోకుండాజరిగిపోయిన ఆసంఘటనను అట్టేపట్టించుకున్నట్టులేదు. యథా ప్రకారంగా- తన తోచనట్టుగానే మెసలుతూంది. తనూ- మొదట దూరంగా వుందామనుకున్నాడుకానీ- ఆమెదగ్గర తనకున్న అతి చొరవ వలనఅది సాధ్యపడలేదు.

అన్నయ్య ఆఫీసుకు వెళ్ళాడు. ఏంపి తోచనందున ఏదో పుస్తకంతీసి చూస్తున్నాడు గోపాలం.

సుమతి తనపనులు చక్కబెట్టుకొని అతనిముందు కొచ్చింది.

ఆమె వేపొక సారిచూసి, తిరిగి చదువులో మునిగిపోయాడు. గోపాలం.

సుమతికి కోప మొచ్చింది. విసురుగా- అతను చదువుతూన్న పుస్తకం లాగిఅవతల పారేసింది.

"రాకరాక వచ్చావు- ఎప్పుడూ పుస్తకం మొహం మీదేను కూర్చుంటావ్! ఏమైనా కబుర్లు చెప్పు గోపీ!" అన్నదామె.

గోపాలం ఆమెకేసి ఆశ్చర్యంగా చూశాడు. "ఏంకబుర్లు చెప్పను వదినా? మాటలాడ వలసినవన్నీ అయిపో

మూలశంక
త్వరగా
సమ్యకమైన
హెడెన్సా
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు !
DOL-327/1 TO

యాయి: ఇంకేవున్నాయ్ మాట్లాడ్డానికి?"

"భలే వాడివోయ్! మాట్లాడాలంటే కబుర్లే కరవా? అద్సరేగాని_ ఇంకా పైచదువులు చదువుతావా? లేక,.మీ అన్నయ్యలా ఏదో ఉద్యోగంలో స్థిర పడిపోతా-?" అనడిగింది.

"లేదొదినా! ఎమ్మే చదవాలను కుంటున్నాను. ఈరోజుల్లో గ్రాడ్యు యేట్లనెవడు పలకరిస్తున్నాడు? సీట్ దొరికితే తప్పకుండా చదవాలను కుం టున్నాను. అద్సరేగాని, వదినా! ఒక టడుగుతాను, కోపం తెచ్చుకోవుకదా?" గోపాలం సుమతి ముఖంలోకి కుతూ హలంగా చూశాడు.

"ఒకటేంటి. పదడుగు! ఎందుకా సందేహాలు, గోపీ:" సుమతి ఆశ్చ ర్యంగా అతనికేసి చూసింది.

"... లేను. మీ పెళ్ళయి అయిదే ళ్ళయి ఒక బుజ్జిగాడ్నయినా మాకం దించా ... " సిగ్గుపడ్తూ న్నట్ట న్నాడు గోపాలం.

సుమతి ... కోపంతో అతనివేపు చూసి ... లోనే ... తుంది. మెల్ల ... లా: "చిలిపి నం. కొ... పెళ్ళి ... లేవా, గోపీ!నీ ... లా స... ధా...ం చెప్పగల వ ... ?"

"... ?" అర్థకానట్టు అ... యకం ... మె ముఖంలోకి చూశాడు.

అ... చూపులు భరించలేక తనరెం డు చే...తో ముఖాన్ని కప్పుకున్నది.

"ఏవోం_ ఐదేళ్ళక్రితం ఈప్రశ్నడిగి వుంటే - చెప్పగలిగేదాన్నేమో! ఇప్పుడు.... నువ్వు... చాలా పెద్దవాడి వయిపోయావ్ ....నాకు సిగ్గేస్తుంది, చెప్పడానికి?"

గోపాలం విలాసంగా నవ్వాడు "భలేదాని వొదినా! ఐదేళ్ళక్రితం - అంటే మీపెళ్ళయిన కొత్త అన్నమాట అప్పుడీ సంగతెలా అడుగుతానసలు నువ్వుచెప్పినా, చెప్పకపోయినా? పోన్లే, అంతసిగ్గయితే చెప్పొద్దులే!"

సుమతికి తన పొరపాటు తెలిసి, నాలిక్కరిచు కుంది. కానీ, ఏంమాట్లాడ లేదు.

ఒకఐదు నిముషాలు మౌనంగా దొర్లిపోయాయి.

"గోపీ" సుమతి మాట్లాడింది, "అవున్నువ్వు కాలేజీ స్టూడెంట్ ఒక ప్పుడు. బహుశా, సిగరట్ హాబిట్ వుందనుకుంటా నవునా? మరైతే కాల్చవేవయ్యా?"

గోపాలం నిర్ఘాంత పోయాడు. వదినేనా మాట్లాడుతున్నది? "అవును గోపీ! అలవా టున్నప్పుడు కాల్చడాని కేం? మాకోసమని నువ్వు బిగపట్టు కొని ఎన్నాళ్ళు కూర్చుంటావ్? నా ముందు నువ్వు నిస్సంకోచంగా కాల్చొచ్చు. నాకసలు సిగరట్ కాల్చే మగాళ్ళంటే చాలాఇష్టం. నోట్లోసిగ రట్ లేని మగాడు_ ఒకమగాడిలా నాకని పించడు. పెదాలమధ్య సిగరట్ వెలు గుతూంటే, మగాళ్లు చూడ్డానికి చాలా

స్టయిల్‌గా, బ్యూటీఫుల్‌గా వుంటారు."

గోపాలం ఆశ్చర్యంలోంచి తేరుకోలేక పోతున్నాడు పదినకంత భావ స్వాతంత్ర్యం వుందని తన కిన్నాళ్లుగా తెలియనే తెలియదు

ప్యాంట్ పోకెట్‌లోంచి సిగరెట్ కేస్ తీసి, ఒకసిగరెట్ నోట్లో పెట్టుకున్నాడు సుమతి మ్యాచ్‌బాక్స్ స్వతంత్రంగా తీసుకొని, స్వయంగా అతని సిగరెట్టు ముట్టించింది-ముట్టిస్తూ, ఏదో ఆలోచిస్తూ అతని ముఖంలోకి చూస్తూండిపోయింది. చెయ్యి 'చురుక్' మనగానే, "అబ్బా" అని వెనక్కు తీసికుంది

గోపాలం ఆమె మీదకు వంగి, కంగారుగా-"ఏదీ చెయ్యి. చూడనీ వొదినా!" అంటూ కొద్దిగా సెగకు కాలిన ఆమె చేతిని, తన చేతిలోకి తీసుకుని మృదువుగా నిమిరాడు

అదే సమయంలో- విశ్వనాధం లోపలికొచ్చాడు ఆ దృశ్యం చూడనూ చూశాడు వారంతఅన్యోన్యంగావుండటం అగ్నిమీద అజ్యం పోసినట్టయిందతనికి

అతణ్ని చూడగానే ఇద్దరూ దూరంగా విడిపోయారు,

"హుఁ' అని గట్టిగా నిట్టూరుస్తూ వాలు కుర్చీలో వాలిపోయాడు విశ్వనాధం.

"ఇవాళ ఆఫీసు శెలవాండీ?" దగ్గరగా చేరి, సుమతి ప్రశ్నించింది

"ఏం, కాకపోతే ఇంటికి రాకూడదా? కొంచెం తలనొప్పిగా వున్నట్టుంటే, సెలవు పెట్టి వచ్చానిలా!" వ్యంగ్యంగా విశ్వనాధం పలికాడు, సుమతిని కాల్చేస్తున్నట్టు చూపులు చూస్తూ

"అలా అని కాదండీ! సరే, అమృతాంజనం పట్టుకొస్తాను" సుమతి వెళ్ళిపోయింది

"నాకిప్పుడవేం వొద్దు గాని,నన్నిలా బ్రతకనియ్యి! వేళ కాని వేళలో వచ్చి వదినా మరదుల కాటంకం కల్గించాను, క్షంతవ్యుణ్ణి-" ఈసారి గోపాలం వేపు కోపంగా చూశాడతను

గోపాలం కతని అనుమానం అర్థమైంది. కాని. ఎలా చెప్పాలో తెలియలేదు

ఆ రోజు రాత్రి, భోజనాలయ్యాక-గోపాలానికి పక్క అవీ సిద్ధంచేసి,



"గుడ్ నైట్, గోపీ!" అన్నదిసుమతి. అదోలా అతనికేసి చూస్తూ.

"గుడ్ నైట్ వదినా!" గోపాలం మామూలుగానే చెప్పాడు, పక్కమీద కొరుగుతూ.

సుమతి తమ గదిలోకి వెళ్ళిపోయింది.

పక్కగదిలోంచి సన్నని స్వరంతో విశ్వనాథం గొంతుక వినబడుతూంది. గోపాలాన్కి "అయిందా, రాజాగార్కి రాణీగారి సేవ? అప్పుడే గుడ్ నైట్ చెప్పుకున్నారే! ఓహో, అడ్డుగోడలా ఇక్కడ నేనొకడ్నున్నానుకదూ! అయినా, అవాళ లేనూ? మీ కడ్డు వచ్చేనా? పాపం, వెర్రివెధవని నిద్రో తున్నాను గదాని నిశ్చింతగా, బాత్ రూమ్‌లోనే. సిగ్గులేకపోతే సరి? వాడ వయసెంత? నీ వయసెంత? వరసా వావీ వుండక్కర్లేదూ."

సుమతి చాలా సేపటిదాకా ఏమీ మాట్లాడలేదు. చివరికంది: "మీరనన్నెలా, అనుకొన్నా నేనుచెప్పే దొక్కటే! మామధ్య మీరను కుంటున్న సంబంధ వేమీ లేదింతదాకా! అరోజు సంఘటన ఏక్సిడెంటల్‌గా జరిగింది. దానిలో మాఇద్దరి తప్పూలేదు. 'ఎవరూ ఇప్పట్లో లేవరుకదా' తలుపులు గడియ వేసుకోకుండా, నేనునీళ్లు పోసుకోవడం- గోపీ అనుకోకుండా లేచొచ్చి, తలుపులు తోసి, లోపల నేనుండటం చూసి, తలవంచుకు వెళ్ళటం, నేను సిగ్గుతో అప్పుడే తలుపులు గడియ వేసుకోవటం అదే సమయములో మీరూ అనుకోకుండా లేచొచ్చి, ఈసంఘటన చూడటం- ఇవన్నీ అరోజు యథా లాపంగా జరిగిన సంఘటనలు. నమ్మినా, నమ్మకపోయినా- నిజమదే! నన్నన వసరంగా మీఅనుమానాలతో విసిగించకండి, ప్లీజ్:" వేడుకోలుగ దీనంగా,ఆర్ద్రంగా వున్నదామె కంఠం.

విశ్వనాథం ఆమెమాటలు అర్థం చేసుకోలేదు. చాలారాత్రి వరకు తన ధోరణిలో ఆమెను సతాయిస్తూనే వున్నాడు....

* * *

"గోపీ! నువ్వీవూరొచ్చి నన్నుద్ధరించింది చాలిక! మరింతకన్నా ఎక్కువొద్దు. ఇవాళ సాయంత్రం ఎక్స్‌ప్రెస్లోనే ఇంటికి బయల్దేరు." మర్నాడు ఉదయాన్నే విశ్వనాథం ముఖావంగా అన్నాడు.

"సరే, అన్నయ్యా! నీకిష్టం లేకపోయినప్పుడు, నేనెందుకుంటాని ఇక్కడ? కాని, ఈదాగుడు మూతలెందు కన్నయ్యా? నేన్నీ కదరించిట వేమిటి? చిత్రంగా మాట్లాడుతున్నావ్?"

"ఒరేయ్, స్వయంగా చూశాన్నేను! ఇంకానాదగ్గర ఈ నంగనాచి తనమెందుకురా? పోనీ, నిజంచెప్పు! నీకు, వదినకు ఎటువంటి సంబంధ వేర్పడలేదని ప్రమాణం చెయ్యి చూద్దాం?"

"నాకు ప్రమాణాలు ఒట్లుమీద విశ్వాసం లేదన్నయ్యా! నేన్నమ్మని విషయాన్ని నీకెలా చెప్పగలను? నేను చెప్తున్నాను నమ్మన్నయ్యా! మాఇద్దరి మధ్య ఏసంబంధమూ లేదు-" నమ్మకంగాచెప్పాడు గోపాలం.

"ఊహూ" గట్టిగా హుంకరించాడు విశ్వనాథం. "పోనీ ఒకటి

చెప్పు ఐదేళ్ళ క్రితం సంగతులు మరిచిపో! వదినను చూస్తుంటే- ప్రస్తుతం నీలో ఎలాంటి ఫీలింగ్స్ కలగటంలేదా?" -తీక్షణంగా ప్రశ్నించాడు, గోపాలం కళ్ళలోకి చూస్తూ.

గోపాలం ఒకక్షణం మౌనం వహించాడు. "నేను సూటిగా పోయే మనిషి నన్నయ్యా! నాదగ్గిర డొంక తిరుగుడు లేవాల్లేవు. అవున్నిజమే! ఐదేళ్ళక్రితం లేవుగానీ, ఇప్పుడు వదినను చూస్తూవుంటే నాలో ఫీలింగ్స్ కలుగుతున్న మాటనిజమే! అవి- ఒక అందమైన యవ్వనంలో వున్న స్త్రీని, అలాగే యవ్వనంలో వున్న పురుషుడు చూస్తే కలిగే నాచురల్ ఫీలింగ్స్!"

విశ్వనాధం కోపంగా అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

• • •

ఆఫీసులో కాళ్ళు నిలవటం లేదతనికి. ఈరోజే తమ్ముడు వెళ్ళిపోతాడు తన భార్యమీద తనకు ఒపీనియనుందని మరీ చెప్పిన తనతమ్ముడు తను ఇంట్లోంచి కదలడంతోనే సుమతిని మీదకు లాక్కుంటాడు. అత దానిమీద కోరికుంది, సంబంధంలేదనే వాడి మాటలనెలా నమ్మడం? . ఇప్పుడుతానువెళ్ళి, శృంగార డోలల్లో మునిగి తేలుతున్న వారిని, 'రెడ్ హాండెడ్'గా పట్టుకోవాలి. వాళ్ళతప్పులు వాళ్ళచేతే ఒప్పించాలి తర్వాత .

విశ్వనాధం అఫీసు వదిలి, ఆమిట్ట మధ్యాహ్నపు ఎండలో, వడివడిగా నడుస్తూ ఇల్లుచేరుకున్నాడు. జాగ్రత్తగా చప్పుడు చెయ్యకుండా తలుపు సందుల్లోకి తొంగి చూశాడు అతని అనుమానం నిజమయింది. లోపల గోపాలం, సుమతి- ఒకరిగాఢాలింగనంలో మరొకరు పరవశం చెందుతూ, ఒకరిచేతుల్లో వేరొకరు నలిగిపోతూ ఒకరి ముద్దుల్లో ఇంకొకరు కరిగిపోతూ- మూర్తీభవించిన శృంగారమూర్తుల్లా వున్నారు

"ఛీ! పయోముఖ విషకుంభాలు! కృతఘ్నులు!! నమ్మక ద్రోహులు!!! చూస్తే ఇద్దరూ తనకెంతో కావలసినవారే! ఒకరు- అర్ధాంగి వేరొకరు- స్వంత తమ్ముడు! కానీ, ఇద్దరూ తన్నెంత మాయకుణ్ణి చేసి మోసగించారు. ఏమీ తెలియని నంగనాచుల్లా తమమధ్య ఏమీ లేదన్నారు ధూ!"

చూడకూడదనుకుంటూనే మరోసారి చూశాడు గోపాలం సుమతిని పక్కమీదకు తోసి- తాను మితిమీరిన తమకంతో- మీద వాలిపోతున్నాడు ..

మితిమీరిన అసహ్యంతో ముందు కడుగెయ్యబోయాడు. కానీ, లోపల్నుంచి మెల్లగా ఏవో మాటలు వినిపించగా, ఆగిపోయాడు. అవి గోపాలం పలుకులు "మన దేవారి వదినా! ఈపరిస్థితుల్లో అన్నయ్య మనమెంత చెప్పినా నమ్మడు నేను వెళ్ళిపోయినా నిన్ను అనుమానించి రంపాన పెడతాడు. మనకిద్దరికీ ఒకరికొకరిమీద కోరిక వున్నప్పుడు- మనమధ్య నిజంగా ఏంలేకపోయినా కానీ అన్నయ్య నమ్మనప్పుడు ఎలాగూ అవమానాలు బాధలు భరించే బదులు- ఈ అలౌకికానందాన్ని అనుభవించే భరించుదాం!"

విశ్వనాధం శిలాప్రతిమే అయిపోయాడు! ●●●